## దశల వారీగా అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత

బడంగ్‌పేట, జనవరి19: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలలో అభివృద్ధి పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆదివారం ప్రారంభించారు. దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తామని ఆమె పేర్కొన్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు.

## వ్యక్తి అదృశ్యం



మహేశ్(ఫైల్)

హయత్‌నగర్, జనవరి 19 : ఇంటి నుంచి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తొర్రూర్, బాలాజీనగర్, ఫేజ్-2లో బత్తుల మహేశ్ వృత్తిరీత్యా ప్రైవేట్ ఉద్యోగి. అతడికి ఏడాది క్రితమే వివాహం జరిగింది. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఇంటి నుంచి బయటికి వెళ్లిన మహేశ్ సాయంత్రానికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా వస్తాను అని చెప్పిన అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్‌గా వచ్చింది. కుటుంబ సభ్యులు అతడి ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా దొరకలేదు. సోదరి జ్యోతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని కాచిగూడ ట్రాఫిక్ ఏఎస్సై అనిల్‌గౌడ్ అన్నారు.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం నింబోలిఅడ్డాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ వాడకం, ఓవర్‌టేక్, రాంగ్‌రూట్‌లో వెళ్లడం వల్ల జరిగే అనర్థాలను వాహనదారులకు వివ రించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ.. ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలన్నారు. యువత ఓవర్ స్పీడ్‌లో వెళడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంద న్నారు. – కాచిగూడ, జనవరి 19:

# విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరిస్తా



ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

మన్సూరాబాద్, జనవరి 19: ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం ఎల్బీనగర్, చింతలకుంటలోని ప్రలవిగార్డెన్‌లో నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్మోహన్ చారి, గౌరవ అధ్యక్షుడు లాలుకోట వెంకటాచారి, ప్రధానకార్యదర్శి సొల్లేటి కృష్ణమాచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడిగా అందోజు శ్రీనివాసచారి, గౌరవ అధ్యక్షుడిగా నాగోజు రామాచారి, ప్రధానకార్యదర్శిగా కొండోజు వేణుగోపాలచారి, కార్యనిర్వాహక అధికారిగా పడకంటి వెంకటాచారి, కోశాధికారిగా బొల్లోజు నరసింహాచారి, ప్రచారకార్యదర్శిగా దార్ల జంగయ్యాచారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమితుడైన వెలకుర్తి చంద్రశేఖరాచారికి రంగారెడ్డి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు పులిగిల్ల శ్రీనివాసచారి నియామక పత్రాలను అందజేయగా ముఖ్య అతిథుల సమక్షంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆవిష్కరించారు. మధుసూదనాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

## రాఘవేంద్రకాలనీ నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులు

బడంగ్‌పేట, జనవరి 19: బడంగ్‌పేటలోని శ్రీ రాఘవేంద్రకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సత్యనారాయణచారి, ఉపాధ్యక్షులుగా రవికుమార్, జానారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాజు, భరత్, సలహాదారులుగా జోగిరెడ్డి,సోమశేఖర్డ్డి, నర్సింహ, కోశాధికారిగా జవహర్,ఫైనాన్స్ సలహాదారుడిగా సూర్యప్రకాశ్‌ను ఎన్నుకున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

## నాచారంలో 'లక్ష డప్పుల' ర్యాలీ

**ఉప్పల్, జనవరి 19:** నాచారం మాదిగ సంఘం ఆధ్వర్యంలో మాదిగల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దతుగా నాచారం నుంచి వంద డప్పుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారంలో ఆదివారం డప్పులతో ర్యాలీ చేపట్టారు. వర్గీకరణ అమలు చేసేవరకు పోరా టం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం నేతలు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై ఆసక్తి చూపాలి




బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు

కందుకూరు, జనవరి 19 : యువకులు క్రీడలపై ఆసక్తి చూపాలని మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి సూచించారు. మండల పరిధిలోని నేదునూరు గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మొదటి బహుమతి కింద బుడ్డీరపు శ్రీనివాస్ రూ. 10వేలు, రెండో బహుమతి కింద రూ. 5 వేలను అఫ్జల్ భేగ్‌లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి చూపితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. క్రీడాకారులకు సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. క్రీడలను చాలెంజ్‌గా తీసుకోవాలని కానీ గెలుపు ఓటములు సహజమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, మండల కో ఆర్డినేటర్ ఎండీ అజ్జల్ భేగ్, బొర్ర సురేశ్, సోమరాజు వెంకటేశ్, కుమార్, శ్రీరాములు, బాబు, దర్షన్, కురుణాకర్, వెంకటేశ్, సుధాకర్, రాజు, మహేందర్, శ్రీశైలం యాదవ్, క్రీడాకారులు, యువజన సంఘం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న రాజశేఖర్ శర్మ

కందుకూరు. జనవరి 19 : మండల పరిధిలోని పులిమామిడి చీకటి వేంకటేశ్వర బ్రహ్మోత్సలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆహ్వానించారు. దేవస్థాన చైర్మన్ మొకరాల రాజశేఖర్ శర్మ ఆదివారం ఆమెను కలిసి రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో శ్రీనివాస కల్యాణ మండపం, కోనేరు, ప్రహరీ, ధర్మశాల ప్రత్యేక షెడ్ల నిర్మాణం, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. నిధులు మంజూరు చేసి అన్ని వసతుల కల్పన కోసం కృషి చేస్తానని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు లోనుకావొద్దు



సాయిరెడ్డిగూడలో మాట్లాడుతున్న సీఐ కృష్ణం రాజు

కందుకూరు, జనవరి 19 : యువకులు సన్మార్గంలో పయనించాలని గ్రీన్ ఫార్మాసిటీ సీఐ లిక్కి కృష్ణం రాజు తెలిపారు. మండల పరిధిలోని సాయిరెడ్డిగూడలో ప్రీమియర్ లీగ్ 5 సీజన్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు లోనుకావద్దని సూచించారు. దేశ భవిష్యత్ యువకులపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. యువకులు ముందుకు వచ్చి సమష్టిగా క్రీడలను నిర్వహించడం పై అభినందించారు. పంతాలు, పట్టింపులకు పోవద్దని కోరారు. యువకులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని వివరించారు. డ్రగ్స్, మత్తు పదార్థాల లాంటి జోలికి వెళ్లి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని అన్నారు. చెడు మార్గంలో పయనించే యువకులను గుర్తించి మంచి మార్గంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. రమేశ్,పంచాయతీ కార్యదర్శి పంతు నాయక్, రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ, మాజీ సర్పంచ్ మహేశ్, రామక్రిష్ణ, శ్రీనివాస్, శంకర్, శేఖర్, శ్రీను, నర్సింహ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 25న దేశభక్తి గీతాలు

రవీంద్రభారతి, జనవరి 19 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో దేశభక్తి గీతాలు, పాటలు, కవితలు, నాట్య సంబురాలు నిర్వహిస్తున్నట్లు సర్వేజనా సుఖినో భవంతు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈఎస్ ఎస్ నారాయణ మాస్టర్ తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. దేశభక్తిగీతాలు, కూచిపూడి, భరతనా ట్యం, పేరిణి నృత్యం, మిమిక్రీ, మ్యూ జిక్, కరాటే, కుంగ్‌ఫూ, మ్యూజికల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్, సీనియర్, సూపర్ సీని యర్ విభాగాల్లో పోటీలు నిర్వహి స్తున్నామని చెప్పారు. ఆసక్తి గలవారు ఈనెల 20 లోగా తమ పేర్లను 9652347207 నంబర్‌కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలన్నారు.

## చెత్త రహిత కాలనీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి




పాత వస్తువులను సేకరిస్తున్న శానిటేషన్ విభాగం సిబ్బంది

**కాప్రా, జనవరి 19:** కాప్రాసర్కిల్‌లో శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టే ప్రత్యేక స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సర్కిల్‌డిప్యూటీకమిషనర్ డి.జగన్ కోరారు. ఆదివారం కాప్రాడివిజన్ పరిధిలోని సాయిబాబా ఆఫీసర్స్‌కాలనీ, లేక్‌వ్యూ కాలనీ, మాధవపురి, భాస్కర్‌రావునగర్ కాలనీల్లో జీహెచ్‌ఎంసీ కాప్రాసర్కిల్ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన నిర్వహించారు.

ఈ సందర్భంగా కాలనీల్లోని నివాసాల నుంచి నిరుపయోగంగా ఉండే పాతవస్తువులను శానిటేషన్ విభాగం సిబ్బంది సేకరించారు. అనంతరం సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ సాయిబాబా మందిరం ఆవరణలో కాలనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్ మాట్లాడుతూ కాప్రాసర్కిల్ డీసీ జగన్ ఆదేశాలతో జీహెచ్‌ఎంసీ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో త్రిపుల్‌ఆర్ (రెడ్యూస్, రియూజ్, రిసైకిల్)కార్యక్రమం కింద చేపడుతున్నామనీ, ఈ ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలకు కాలనీవాసులు సహకరించాలని, కాలనీలను చెత్తరహితంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్, ఎస్‌ఎఫ్‌ఏలు సంజీ వ, వసంత, అంజలి, కాలనీల ప్రతినిధులు మనోజ్ఞరెడ్డి, మీనా రవీంద్రన్, చంద్రశేఖర్, జ్యోతి, శ్రీనివాస్, డాక్టర్ రూప తదితరులు పాల్గొన్నారు.

## గురువులను అలరించిన 'నర్తన' అభినయం



ప్రముఖ నృత్యగురువులు కళాకృష్ణను సత్కరిస్తున్న యువ నర్తకి నర్తన తదితరులు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 19 : పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం 'నవ జనార్ధన పారిజాత శీర్షిక'న ప్రముఖ నృత్య గురువులు సంధ్యాపవన్ కమూర్తె, యువ కళాకారిణి నర్తన చక్కని అభినయంతో ఆహూతుల ప్రశంసలందుకుంది. వాగ్దేవి ఆర్ట్స్ అకాడమీ, స్వరనర్తన సంస్థ సంయుక్తాధ్వర్యంలో ఆంధ్రనాట్య సంప్రదాయంలో సత్యభామ శ్రీకృష్ణుల మధ్య జరిగే భామాకలాపం ప్రణయగాథ ఆధారంగా తన నాట్యంతో అలరించింది. కేంద్రసంగీత నాటక అకాడమీ అవార్డుగ్రహీత డాక్టర్ కళాకృష్ణ, పద్మశ్రీ ఉమామహేశ్వరి, భాజాపా మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి, నటులు మధుసూదన్ తదితరులు నర్తనను అభినందించారు.

## కాచిగూడలో డ్రంక్ అండ్ డ్రైవ్

కాచిగూడ,జనవరి 19: మందుబాబులపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి బర్కత్‌పుర ఏరియాలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పది మంది ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేశారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వాహనదారులు తాగుడుకు బానిసై విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని, కుటుంబసభ్యులను దృష్టిలోపెట్టుకొని వాహనాలను నడపాలని అన్నారు.

## ఫుట్‌పాత్‌పై వ్యక్తి మృతి

కాచిగూడ,జనవరి 19: అనారోగ్యంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ పోస్టాఫీస్ ఫుట్‌పాత్‌పై ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి(40) మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడు ఆకుపచ్చ చొక్కా, బూడిద రంగు ప్యాంట్ ధరించి 5.4 అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

## ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శం



కేక్ కట్‌చేస్తున్న హైదరాబాద్ యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ రెవరెండ్ డాక్టర్ జాయ్ చరియన్, సంఘకాపరి పాస్టర్ రెవరెండ్ సామ్యేల్‌బాబు బైరపోగు

మలక్‌పేట, జనవరి19: ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమని, పరుల క్షేమాన్ని కోరి ప్రార్థనలు చేయటమే క్రైస్తవమని హైదరాబాద్ యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ రెవరెండ్ డాక్టర్ జాయ్ చరియన్ అన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని కృష్ణ తులసీనగర్ బేతనీయ బాప్టిస్టు చర్చిలో ఆదివారం చర్చి 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చర్చి పాస్టర్ రెవరెండ్ సామ్యేల్‌బాబు బైరపోగు, కార్యదర్శి షీలా డోరతి బైరపోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు ఆయన ముఖ్య ప్రసంగికులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏసుప్రభు పరుల పాపాలను కడిగివేసేందుకు శిలువనెక్కి తన రక్తాన్ని చిందించాడని, ప్రజలను పాప విముక్తులను చేసేందుకు సకల మానవాళి పాపాలను ఏసుక్రీస్తు తనపై వేసుకున్నాడని తెలిపారు. ప్రేమ, కరుణ, శాంతి విలువలను ఏసుప్రభువు ప్రపంచానికి చాటారని, మానవత్వం, శాంతికి చిహ్నం క్రైస్తవమని ఆయన పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని, మానవత్వాన్ని మించిన పుణ్యకార్యం సృష్టిలో మరోటిలేదని వివరించారు. క్రైస్తవులు ఎల్లప్పుడూ ఇతరుల మేలు కోరి ప్రార్థనలు చేస్తారని, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకొని అండగా నిలవటమే అసలైన మానవత్వమని ఏసుప్రభు సూచించారని అన్నారు. జననం, మరణం రెండూ దేవుడి ప్రసాదించిన వరాలేనని, జననాన్ని ఎంత సంతోషంగా స్వీకరించామో, మరణాన్ని కూడా అంతే సంతోషంగా స్వీకరించాలని, దైవేచ్ఛను ఎవరూ కాదనటానికి వీలులేదన్నారు. ప్రజలందరికి మనోధైర్యాన్ని ప్రసాదించి ప్రజలంతా సంతోషంగా జీవించేలా దీవించాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్‌చేసి భక్తులకు పంచారు. ఈ సందర్భంగా చర్చిలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. చర్చి పాస్టర్ రెవరెండ్ సామ్యేల్‌బాబు బైరపోగు, చర్చి కార్యదర్శి షీలా డోరతి బైరపోగు జాన్ మోజెస్, కిశోర్‌బాబు, సత్యానందం, ప్రశాంత్, సుధీర్, సుకుమార్, ప్రియాంక, రమణ, లీన పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జనవరి 19:** కాలనీల సమగ్రాభివృద్ధికి సహకారం అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్‌లోని భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను గుర్తించామని, త్వరలోనే వాటికి పరిష్కార చర్యలు చేపడతామన్నారు. డ్రైనేజీ, రోడ్లు, తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని చెప్పారు. కాలనీవాసులు సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కాలనీ సంక్షే మ సంఘాలు భాగస్వాములుగా ఉండాలని కోరా రు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి, కంచర్ల మధుసూదన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### క్షత్రియ సమాజ్ సంఘం అభివృద్ధికి కృషి

కాప్రా:క్షత్రియ సమాజ్ సంఘం అభివృద్ధికి , వారి సమస్యల పరిష్కారానికికృషిచేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రాలో బవసర్ క్షత్రియ సమాజ్ హైదరాబాద్ (నార్త్)ఆధ్వర్యంలో కాప్రాలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఏబీఆర్‌ఎస్ నాయకులు నవీన్ గౌడ్, క్షత్రియ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్, కాప్రాసర్కిల్ అధ్యక్షులు కిశోర్, జాయింట్ సెక్రెటర్ విజయ్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం



రిటైర్డు జస్టిస్ చంద్రయ్యను సన్మానిస్తున్న రాజబోయిన కుమార్‌యాదవ్, సంస్థ ప్రతినిధులు

సైదాబాద్, జనవరి 19 : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నూతన కార్యవర్గాన్ని సంస్థ చైర్మన్ నేమ్‌సింగ్, సౌత్ చైర్మన్ సయ్యద్ కాజీమ్ అలీ హస్మీ ప్రకటించారు. రిటైర్డు జస్టిస్ చంద్రయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల ప్రత్యేకత ప్రజలందరికీ తెలియజేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేసి వారిని అభినందించారు. రాజబోయిన కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కాచిగూడ,జనవరి 19: మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం ప్రగతి పథంలో పయనిస్తుందని హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ అన్నారు. హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో ఉచిత కుట్టు,మగ్గం శిక్షణ శిబిరంలో పొంది ప్రతిభ చూపిన మహిళలకు ఆదివారం హర్రస్‌పెంట శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆయన సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. మహిళల ఉపాధి కోసం ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో గత కొన్నేండ్లుగా ఉచితంగా కుట్టు, మగ్గం శిక్షణ, పలు ఉపాధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. బోర్డు సభ్యులు కుశాల్, రాజ్‌కుమార్‌విగ్, సాయిగిరిధర్, సి.నందకిషోర్ యాదవ్, విజయ్‌కుమార్, భీమాగౌని కృష్ణాగౌడ్, రతన్ విద్యాసాగర్, డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు, దల్వీర్‌సింగ్‌పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో గ్యార్వీ

**ఉప్పల్, జనవరి 19:** చిలుకానగర్‌లో ఎండి.మహమూద్, చిలుకానగర్ మైనార్టీ బ్రదర్స్ ఆధ్వర్యంలో జష్న ఈ గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు కొండల్ రెడ్డి, జగన్, బాలేందర్, శ్యామ్, షఫీ, హనీఫ్, గౌస్, బాబా, పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

## నూతన నియామకం



నియామక పత్రం అందుకుంటున్న నారాయణ

కందుకూరు, జనవరి 19 : మండల పరిధిలోని లేమూరు గ్రామానికి చెందిన ఎడ్ల నారాయణ నియోజకవర్గ సమాచార చట్ట పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా ఎనున్నకున్నారు. నియామకపత్రాన్ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సురేందర్ ఆదివారం అందజేశారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణను బలోపేతం చేయడానికి కృషి చేయాలని వారు సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను వమ్ము చేయకుండా నిర్వహిస్తానని నారాయణ తెలిపారు. యాదయ్య, శ్రీనివాస్ యాదవ్,లు పాల్గొన్నారు.

## యోగి వేమనకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న రెడ్డి సంఘం నేతలు

**చర్లపల్లి, జనవరి 19:** చర్లపల్లి డివిజన్ చక్రీపురంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్వకవి యోగి వేమన జయంతి సందర్భంగా కుషాయిగూడ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మొగిలి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట నర్సింహ్మరెడ్డి, సంయుక్త కార్యదర్శి సురేశ్‌రెడ్డి, సలహాదారులు బొలంపల్లి రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## అలరించిన 'యువ భువనవిజయం' రూపకం

తెలుగు యూనివర్సిటీ, జనవరి 19: శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిల యం, చిమ్మపూడి ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం జరి గిన యువ భువన విజయం సాహిత్య, సంగీత రూపకం అలరించింది. శ్రీకృష్ణదేవరాయల కాలంలో విశిష్టమైన భువన విజయం రూపకాన్ని నేటితరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని శాసనమండలి సభ్యులు సురభివాణీదేవి, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి భాషా నిలయం కార్యవర్గాన్ని ప్రశంసించారు. భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి. ఉదయవర్లు, తెలుగు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య వెల్దండ నిత్యానందరావు, సాహితీవేత్తలు డాక్టర్ ఓలేటి పార్వతీశం, డాక్టర్ మరుమాముల దత్తాత్రేయ శర్మ పాల్గొన్నారు.